

రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే దంపతులు

## రాజన్న సన్నిధిలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే

వేములవాడ టౌన్, డిసెంబర్ 10: కార్తీక మాసం సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతిరెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం వారిని నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు తిరుపతిరావు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, ఇన్‌స్పెక్టర్ సంకెపల్లి పవన్‌కుమార్ ఉన్నారు.

## సేవలకు గుర్తింపు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 10: కళా, పర్యావరణరంగంలో అందించిన సేవలకు గానూ ఇద్దరికి తెలుగువెలుగు సాహితీ స్వచ్ఛంద సంస్థ వారు అవార్డులు అందించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో కార్వింగ్ కళలో శ్యామంతుల అనిల్, పర్యావరణ సేవలో దుంపెన రమేశ్‌ను ఎంపిక చేశారు. అనంతరం శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందించారు.

## ఘనంగా కార్తీక వనభోజనాలు



వన భోజనాలు చేస్తున్న అనువంశీక కుటుంబాల బ్రాహ్మణులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 9: పట్టణంలోని బ్రాహ్మణ అనువంశీక కుటుంబాల వారందరూ ఆదివారం జవహర్‌లాల్‌నెహ్రూ బీఈడీ కళాశాల ప్రాంగణంలో కార్తీక వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు సమీపంలో కార్తీక దామోదరుడిని పూజించి అక్కడే వనభోజన సమారాధనలో పాల్గొనడం ఎంతో పుణ్య ప్రదమైనదని వనభోజన నిర్వాహకుడు ఈశ్వరగారి నరహరిశర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై, మాట్లాడారు. అనువంశీక కుటుంబాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను అనువంశీక కుటుంబాల బ్రాహ్మణులు సత్కరించారు. ఇక్కడ ఈశ్వరగారి రమణ, మామిడిపెల్లి కృష్ణమూర్తి, గర్శకుర్తి వెంకటేశ్వర్లు, మధు, ప్రవీణ్, మహేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## జీపీ నిధుల్లో అవినీతి అవాస్తవం

ఇల్లంతకుంట, డిసెంబర్ 10: వల్లంపట్ల గ్రామ పంచాయతీ నిధుల్లో అవినీతి జరిగినట్లు ప్రచారం చేయడం అవాస్తవమని, ప్రతి పనికీ రికార్డులు ఉన్నాయని సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ, ఉప సర్పంచ్, కొంత మంది కాంగ్రెస్ నాయకులు సమాచార హక్కు చట్టానికి ఫిర్యాదు చేయగా, అధికారులు జీపీ కార్యాలయానికి వచ్చి రికార్డులు పరిశీలించారన్నారు. ప్రతి పనికీ రికార్డులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తానంటే గిట్టనివారు అసత్యాలను ప్రచారం చేయడం సరికాదన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని తెలిపారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎంపీపీ దంపతులు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 10: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆదివారం తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస-రాజు దంపతులు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య కలిశారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో రామన్నను ప్రత్యేకంగా కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ కోలుకుంటున్నారని కేటీఆర్ చెప్పారని వారు పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 10: గొల్లపల్లిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టాటా పికప్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఎచ్‌వో రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గొల్లపల్లిలో తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇసుక లోడ్‌తో ఉన్న వాహనాన్ని గుర్తించారు. డ్రైవర్ శివరాత్రి మహేశ్, యజమాని ఆలకుంట రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో రవీందర్‌రెడ్డి తెలిపారు.

# మహిళా సాధికారతకు కృషి

- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం




వేములవాడ రూరల్: తిప్పాపూర్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

వేములవాడ రూరల్, డిసెంబర్ 10: మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నా రు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆదివారం ఆయన పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్‌లో మ హిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించి, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. మహిళలు చార్జీలు లేని ప్రయాణం చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో వేములవాడ తిప్పాపూర్ నుంచి చెక్కపల్లి మీదుగా జగిత్యాల బస్టాండ్ వరకు ప్రయాణించారు. అనంతరం మహిళలకు ఉచిత బస్సు టికెట్లు అందించారు. ఆయన వెంట ఆర్డీవో మధుసూదన్, డిపో మేనేజర్ మురళీకృష్ణ, చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్, పుల్కం రాజు, వెంకటస్వామి, రాకేశ్, మధు, స్వామి, సత్యలక్ష్మి, అనిత ఉన్నారు.


### ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

వేములవాడ/వేములవాడ టౌన్, డిసెంబర్ 10: వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం ఎమ్మెల్యేను వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, అబ్కారి సీఐలు రాము, శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం, రాజన్న ప్రసాదం అందజేసి, శాలు వా కప్పి సన్మానించారు. ఇక్కడ ఎడ్ల శివ, తదితరులు ఉన్నారు.





వేములవాడ: ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ తిరుపతి, ఎక్సైజ్ సీఐలు రాము, శ్రీనివాస్



వేములవాడ టౌన్: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఈవో కృష్ణప్రసాద్

## ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 10: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్మల శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రంగు అంజయ్య, ప్రధాన కార్యద్శిగా సామల గణేశ్, కోశాధికారిగా జూకంటి శంకర్, సహాయ కార్యదర్శిగా ముక్క శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏరా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు చిట్యాల రత్నాకర్, మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, తిరునహరి జీవన్‌మూర్తి ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని బీఆర్ఎస్ సీనియర్ నేత పుర్మాణి రాంలింగారెడ్డి, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, న్యాయవాది దోర్నాల సంజీవరెడ్డి, కోడం రమేశ్, మోర రాజు, బాల్‌రెడ్డి, సభ్యులు అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



రుద్రంగిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, నాయకులు

రుద్రంగి, డిసెంబర్ 10: మండల కేంద్రంలో ఇటీవల పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబాలను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. ఎక్కిలపురం హనుమవ్వ, చెప్పారపు ధర్మపురి, మర్రిపెల్లి గంగవ్వ, తర్రె నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుంటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇక్కడ నాయకులు మెహన్‌రెడ్డి, గంగాధర్, వెంకటేశ్, మనోజ్, దాసు, రవి తదితరులు ఉన్నారు.

## తవుటు కనకయ్యకు పరామర్శ



తవుటు కనకయ్యను పరామర్శిస్తున్న తోట ఆగయ్య, జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 10: సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తవుటు కనకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆదివారం ఆయనను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించారు. బీవైనగర్‌లోని కనకయ్య ఇంటికెళ్లి, ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పట్టణశాఖ కార్యదర్శి మ్యాన రవి, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ సారు.. త్వరగా కోలుకోవాలని

- దర్గాలో బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 10: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పెద్దగుట్టకు తరలివెళ్లారు. బడాపహాడ్‌లోని హజరత్ సయ్యద్ షాదుల్లా హుస్సేన్ బాబా దర్గా (పెద్దగుట్ట)లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్దగుట్టలో కేసీఆర్ ఫ్లెక్సీని ప్రదర్శించి, అనుకూలంగా నినదించారు. సారు త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ఇక్కడ సయ్యద్ అఫ్రోజ్, పొనం వంశీ, పవన్, రాకేశ్, విజయ్, ప్రణయ్, విష్ణు, విజయ్ ఉన్నారు.



ప్రార్థనలు చేసి, కేసీఆర్ ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు